అనుదినం జనపక్షం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
ఆదివారం 06 ఆగస్టు 2023
1

ఫిట్ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-రెబ్బెన

బెల్లంపల్లి ఏరియాలో ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్‌లోని పలు డిపార్ట్‌మెట్ల ఫిట్ కమిటీలను ఎన్నుకున్నట్టు ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భయ్య మొగిళి తెలిపారు. మండలంలోని గోలేటిలోని కేఎల్ మహేంద్రభవనంలో శనివారం ఏఐటీయూసీ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఫిట్ కమిటీలను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఎస్ఎంసీసీ ఫిట్ కార్యదర్శి కందుల మల్లేష్, సీహెచ్‌పీ ఫిట్ కార్యదర్శిగా సమ్మటి రామయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

మద్యం దుకాణాలకు ప్రారంభమైన దరఖాస్తులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో 32 మద్యం దుకాణాలకు ఎక్సైజ్ అధికారులు నోటిఫికేషన్ విడుదల చేయగా రెండో రోజు శనివారం షెడ్యూల్ ఏరియా ప్రాంతంలో ఉన్న దుకాణం నెంబర్ 30కి ఒక దరఖాస్తు వచ్చినట్లు సీఐ మోసిన్ అలీ తెలిపారు. ఈనెల 18వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, దరఖాస్తుదారులు నిర్దేశించిన నమూనాలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.



నిర్దేశించిన లక్ష్య సాధనకు కృషి చేయాలి



నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియాలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యసాధనకు ప్రతి ఒక్క ఉద్యోగి, అధికారి కృషి చేయాలని డైరెక్టర్లు బలరాం, శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం వారు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు భూగర్భ గనులలో ఉద్యోగులను అవసరాలకు అనుగుణంగా జనరల్ షిఫ్ట్‌లలో పంపించడానికి తీసుకోవాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలని, భూగర్భ గనులలో ఎస్డీఎల్ యంత్రాల సంబంధిత స్పేర్ పార్ట్స్ కొనుగోలుకు సంబంధించిన అంశాలపై కూలంకషంగా చర్చించి, భూగర్భ గనులలో తీస్తున్న నాణ్యమైన బొగ్గుకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, అందువల్ల రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయాలని సూచించారు. శ్రీరాంపూర్ ఏరియాలో ఉన్న భూగర్భ గనులు గత ఆర్థిక సంవత్సరం నిర్దేశిత లక్ష్యాలను సాధించడం చాలా సంతోషకరమైన విషయమని ఈ ఆర్థిక సంవత్సరం 2023-2024లో కూడా తప్పనిసరిగా నిర్దేశిత లక్ష్యాన్ని సాధించడానికి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, భూగర్భగనులలో యంత్రాలకు సంబందించిన స్పేర్ పార్ట్స్ ఏరియా స్టోర్స్ నుంచి తెప్పించుకొని ఉత్పత్తి, ఉత్పాదకత పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టూ జీఎం రఘు కుమార్, ఇన్‌ఛార్జి ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస్, శ్రీరాంపూర్ ఏరియా ఏజెంట్లు ఏవీ రెడ్డి, గోపాల్ సింగ్, రాముడు, డీజీఎం ఐఈడీ చిరంజీవులు, డీజీఎం ఏరియా స్టోర్స్ యాదయ్య, క్వాలిటీ మేనేజర్ వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

మద్యం టెండర్ దారులకు సూచనలు

నవతెలంగాణ-తాండూర్

ఈ నెల 4 నుండి 18 వరకు ఏ ఫోర్ మద్యం షాపులకు టెండర్ వేసే టెండర్ దారులు తగు సూచనలు పాటించాలని ఎస్సై నిర్మల పటేల్ శనివారం తెలిపారు. ఆమె టెండర్‌దారులకు పలు సూచనలు చేశారు ఒక వ్యక్తి పేరు మీద ఒక మద్యం షాపు కోసం ఎన్ని ధరఖాస్తులైన చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తుదారుడు డ్రా ద్వారా అతని పేరు మీద ఎన్ని షాపులైన పొందవచ్చున్నారు. లక్కీ డ్రా ద్వారా షాపుల అనుమతి పొందిన లైసెన్స్ దారులకు మద్యం అమ్మకాలపై ఆర్డినరి మద్యంపై 27 శాతం మీడియం, ప్రీమియం మరియు బీరుపై 20 శాతం మార్జిన్ చెల్లింపు చేస్తుందని తెలిపారు. వార్షిక ఎక్సైజ్ టాక్స్ ఆరు వాయిదాల పద్ధతిలో చెల్లించవచ్చునని తెలిపారు. ఈ నెల 18న కలెక్టర్ ఆధ్వర్యంలో లక్కీ డ్రా ద్వారా దుకాణాల కేటాయింపు ప్రక్రియ జరుగుతుందన్నారు. లక్కీ డ్రా ద్వారా షాపులు పొందిన యజమానులు ఎలాంటి అదనపు చెల్లింపు లేకుండా పర్మిట్ రూమ్‌లకు ఎక్సైజ్ శాఖ అనుమతిస్తుందని తెలిపారు.

పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి



నవతెలంగాణ-జన్నారం

రైతులు తమ పశువులకు గాలికొంటూ నులిపురుగు నివారణ టీకాలు వేయించుకోవాలని జన్నారం మండల పశువైద్యాధికారి డాక్టర్ కస్తూరి శ్రీకాంత్ అన్నారు. శనివారం మండలంలోని చింతగూడ గ్రామ పంచాయితీ లో 650 ఆవులు, గేదెలు, దూడలకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ, నట్టల నివారణ, ముద్ద చర్మ వ్యాధి, నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆరే జ్యోతి-శిరీష్ గారు, ఎంపీటీసీ వైస్ ఎంపీపీ సుతారి వినయ్, మండల పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి డా.కస్తూరి శ్రీకాంత్, సిబ్బంది శిరీష, సంజీవ్, సాగర్, రెహమాన్, కిషన్, వినోద్, ఆదిత్య, గోపాల మిత్ర రమేష్, రాజన్న పాల్గొన్నారు.

అన్యాయంపై నాయమే గెలిచింది



నవతెలంగాణ-జన్నారం

కాంగ్రెస్ మాజీ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీపై వేసిన అనర్హత వేటును సుప్రీం కోర్టు ధర్మాసనం కొట్టి పడేసిందని, అన్యాయంపై న్యాయమే గెలిచిందని కాగ్రెస్ నాయకులు అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తు శనివారం మండల కేంద్రంలోని ఇరువురికి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బీజేపీ పాలనలో అన్యాయం రాజ్యమేలుతోందని అన్నారు. తమ నాయకుడు భారత్ జోడో యాత్ర ద్వారా ప్రజల మన్ననలు పొందుతుంటే ఓర్వలేక రాజకీయంగా అనగదొక్కేందుకు చేసిన కుట్రలో భాగమే అర్హత వేటు అని అన్నారు. ఈ రోజు సుప్రీం కోర్టు చెంప పెట్టు లాగా రాహుల్ గాంధీకి అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. మోడీ ప్రజాస్వామ్యాన్ని కొల్లగొడదామని చూస్తే ఎవరు సహించబోరని అన్నారు. తమ నాయకుడిపై బీజేపీ ప్రభుత్వం ఎన్ని కుట్రలు పన్నినా అవి ఫలించవని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఫసిఉల్ల, పట్టణ అధ్యక్షులు దూమల్ల రమేష్, కాంగ్రెస్ ఆదివాసి జిల్లా చైర్మన్ నందునాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యం రాజన్న, మండల అధికార ప్రతినిధి అల్లం వెంకటరాజాం, ఎస్సీ సెల్ అధ్యక్షులు మామిడిపెళ్లి ఇంద్రయ్య, నాయకులు లక్ష్మణ్, వసాల రాజేశం, మౌలా బకష్, మంత్రి లచ్చన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు మంద రాజేష్ అబ్దుల్ ముజ్జు, సాగర గౌడ్, దూమల్ల ప్రవీణ్, దూమల్ల ప్రశాంత్ పాల్గొన్నారు.

పేదలకు ప్రభుత్వం ఇండ్ల పట్టాలివ్వాలి

- భూ కబ్జాదారుల నుంచి భూములను కాపాడాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు టి.జ్యోతి

నవతెలంగాణ-నస్పూర్

చెన్నూరు మండలంలోని బావురావుపేట గ్రామ శివారులోని సర్వే నెం.08లో గల ప్రభుత్వ భూములను భూ కబ్జా దారుల నుండి కాపాడి ఇండ్లు నిర్మించుకున్న పేదలకు పట్టాలివ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు టి.జ్యోతి డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) చెన్నూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రాజకీయ శిక్షణ తరగతులు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బోడేంకి చందు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వం రూ.5 లక్షలు ఇవ్వాలని, ఇండ్లు వేసుకున్న పేదలకు రోడ్లు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. ఇండ్ల పోరాటంలో కామ్రేడ్ పోతు కనికరపు రాజన్న కాలనీని ప్రారంభించి అనంతరం రాజన్న సతీమణి లింగవ్వ జెండా ఆవిష్కరణ చేశారు. మహిళల పోరాటం ఫలితంగానే మహిళలకు రక్షణ చట్టాలు వచ్చాయని, పావుల వడ్డీ రుణాలు వచ్చాయని, ప్రభుత్వ విధానాలపై మహిళలు అనేక ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. శ్రామిక మహిళలు పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారని



వివరించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలల్లో మహిళలకు భద్రత లేదని మణిపూర్‌లో జరుగుతున్న మారణహోమాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు పైళ్ల ఆశయ్య మాట్లాడుతూ పేదలు వేసుకున్న భూములను భూకబ్జా దారుల నుండి రక్షించి, పోరాటం చేస్తున్న పేదలకు భూములు పంచాలని స్పష్టం చేశారు. పోరాటం చేస్తున్న పేదలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు రమణ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోమాస ప్రకాష్, కనికరపు అశోక్, జిల్లా కమిటీ సభ్యుడు చందు, దుంపల రంజిత్ కుమార్, చెన్నూరు పట్టణ కార్యదర్శి ఎండి. అవిజ్, కోటపల్లి కార్యదర్శి కావేరి రవి, మారన్న, పార్టీ నాయకులు అరిగేల మహేష్, మోహన్, అనిల్, రేణుక, బుచ్చన్న, ఉమా, శ్రీనివాస్, నగేష్, సమ్మక్క, జయ, నిర్మల, భూదేవి, సాదిక్, రుక్సానా బేగం పాల్గొన్నారు.

తల్లిపాలతో సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ-తాండూర్

తల్లిపాలతో నవజాతి శిశువుకు సంపూర్ణమైన ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ స్వరూప రాణి అన్నారు. శనివారం తాండూర్‌లోని బాల భారతీ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. తల్లి శిశువుకు పాలివ్వడం ద్వారా రొమ్ము అందాశయ, క్యాన్సర్లకు దూరంగా ఉండవచ్చునని తెలిపారు. స్థూల కాయం మధుమేహంవ్యాధి లక్షణాలకు దూరంగా ఉండవచ్చునన్నారు. తల్లి శిశువుకు పాలిచ్చేటప్పుడు సౌకర్యవంతంగా కూర్చొని ప్రశాంతమైన మనసుతో పాలు పట్టడం వల్ల శిశువులో జీర్ణ ప్రక్రియ సాఫీగా సాగి బిడ్డ ఎదుగుదలకు దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ తపాస్ కుమార్, అంగన్‌వాడీ టీచర్ బాలభారతి పాల్గొన్నారు. నిమాదారం అంగన్‌వాడీ కేంద్రంలో సూపర్‌వైజర్ మమత తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో , అంగన్‌వాడీ టీచర్లు సత్యవతి, యాదలక్ష్మి, ధనలక్ష్మి, మీనా, నాగమణి, విజయలక్ష్మి, అనసూర్య పాల్గొన్నారు.

జన్నారం : తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ అన్నారు. శనివారం మండలంలోని పొన్కల్ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జక్కు భూమేష్, ఎంపీటీసీ గుండవరపు హరిని మధుసూదనరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్ : తల్లి పాల వారోత్సవాలలో భాగంగా పట్టణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ ప్రక్కన గల సింగరేణి డిస్పెన్సరిలో శనివారం గర్భిణి స్త్రీలకు, బాలింతలకు తల్లి పాలపై అవగాహన కల్పించారు. ఈ





కార్యక్రమానికి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారిణి డాక్టర్ మానస హాజరై గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు తల్లి పాల విశిష్టత తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ తిరుపతి, కేబినెట్ సెక్రటరీ సంపత్, కోశాధికారి దేవేందర్ రెడ్డి, సత్యం, శ్రీనివాస్, అంజి, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ, రాజు, రెండవ వార్డు కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్, అశా వర్కర్లు సునీత, వెంకటలక్ష్మీ పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ : తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శనివారం స్థానిక జైభీం కాలనీ అంగన్‌వాడి కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పుట్టిన బిడ్డలకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని అన్నారు. బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ఆర్ త్రివేణి, హెల్పర్ యోగిత, ఆశ వర్కర్ పద్మ, ఏరియా లబ్దిదారులు పాల్గొన్నారు.

కౌటాల : తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని సిర్పూర్ ప్రాజెక్టు ఐసీడీఎస్ సీడీపీఓ విజయలక్ష్మి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా కౌటాల మండలంలోని గురుడుపేట గ్రామంలో సర్పంచ్ సునంద ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించుకున్నారు. గర్భిణీలకు సీమంతాలు చేసి చిన్న పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నికాడె అమ్మక్క, కౌటాల సూపర్‌వైజర్ షేక్‌శకీరా పాల్గొన్నారు.


ఆదిలాబాద్ టౌన్ : పట్టణంలో భుక్తాపూర్-7వ అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ అన్నుల్‌వార్ కవిత ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉమా, సీమాసిద్దీఖీ, ఆస్మ, డాలి, శ్రావణి, నేహ, పాయల్ పాల్గొన్నారు.

మూడో మహాసభలను విజయవంతం చేయాలి

- గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి

నవతెలంగాణ-రెబ్బెన

ఈ నెల ఎనిమిదిన గోలేటిలోని కేఎల్ మహేంద్రభవనంలో జరిగే సింగరేని కాలరీస్ వర్కర్స్ యూనియన్ మూడో మహాసభను విజయవంతం చేయాలని గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్ తిరుపతి, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భయ్య మొగిళి పిలుపు నిచ్చారు. మహాసభకు సంబంధించిన గోడ ప్రతులను విడుదల చేశారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా పాల్గొనున్న కామ్రెడ్ వాసిరెడ్డి సీతారామయ్య పాల్గొనున్నారు. శాశ్వత వేజ్‌బోర్డు సభ్యులు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బద్రి సత్యనారాయణ (సీపీఐ జిల్లా కార్యదర్శి), ఇతర యూనియన్ సెంట్రల్ నాయకులు, పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. ఈ మహాసభలో సింగరేణి కార్మికులకు సంబంధించిన సమస్యలపై తీర్మానించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా కోలిండియా అధికారులకు, కార్మికులకు అలవెన్స్‌పై, ఇంకమ్‌ట్యాక్స్ సింగరేణి కార్మికులకు కూడా కంపెనీ చెల్లించాలని, అలాగే సొంతింటి పథకం అమలు, నూతన అండర్ గ్రౌండ్ మైన్ ఏర్పాటు,



ప్రవేయిటీకరణ, కాంట్రాక్టీకరణకు వ్యతిరేకంగా పలు సమస్యలపై తీర్మానం చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కార్యదర్శులు జూపాక రాజేష్, జె కిరణ్‌బాబు, ఫిట్ కార్యదర్శులు మారం శ్రీనివాస్, కందుల మల్లేష్, నాయకులు డి రాజయ్య సోళ్ల శ్రీను, రవీందర్, శంకర్ పాల్గొన్నారు.

మహిళలకు సీపీఆర్‌పై అశగాహన

నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియాలోని ఇల్లందు లేడీస్ క్లబ్ మహిళలకు వ్యాధి నిర్ధారణ, బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ పర్సంటేజ్, సీపీఆర్ విదానంపై డీవైసీఎంఓ డాక్టర్ రమేష్‌బాబు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీరాంపూర్ ఏరియా లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ రాధా కుమారి సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాధా కుమారి మాట్లాడుతూ లేడీస్ క్లబ్ మహిళలు ఈ స్క్రీనింగ్ క్యాంపులో పాల్గొనడం చాలా సంతోషకరమైన విషయమని, మహిళలకు తమ హిమగ్లోబిన్ పర్సంటేజ్, బీపీ, షుగర్ శాతాలు తెలుసుకోవడం వల్ల వారి ఆరోగ్యాన్ని పరిరక్షించుకుంటు, వారి కుటుంబ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో డాక్టర్ స్వప్న పాల్గొన్నారు.

108లో గర్భిణీ ప్రసవం

నవతెలంగాణ-సిర్పూర్(టి)



మండలంలోని లోనువెల్లి గ్రామానికి చెందిన వనిత 108లో సుఖ ప్రసవమైనట్టు ఈఎన్‌టీ అజయ్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గర్భిణీ కుటుంబసభ్యులు 108కు సమాచారం ఇవ్వగా లోనువెల్లి నుండి సిర్పూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో ప్రసవించి పండంటిమగబిడ్డకు జన్మనిచ్చినట్టు, తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నట్టు తెలిపారు. వారిని సిర్పూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్టు తెలిపారు.

7 నుండి 14 వరకు పలు రైళ్ల రద్దు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాజీపేట-బల్లార్షా సెక్షన్‌ల మధ్య నడిచే పలు రైళ్లను ఈ నెల ఏడో తేదీ నుండి 14వ తేదీ వరకు రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. రైల్వే ట్రాక్ మరమ్మత్తుల కారణంగా ఈ రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

రద్దు చేసిన రైళ్లు ఇవే

17003	కాజీపేట- సిర్పూరు టౌన్ (రామగిరి)	07 నుండి 13 వరకు
17004	బల్లార్షా-కాజీపేట (రామగిరి)	07 నుండి 13 వరకు
17033	భద్రాదలంరోడ్-బల్లార్షా (సింగరేణి)	08 నుండి 14 వరకు
17034	సిర్పూరు టౌన్-భద్రాచలంరోడ్‌సింగరేణి	07 నుండి 13 వరకు
07766	సిర్పూరు-కరీంనగర్(పుష్‌పుల్)	07 నుండి 13 వరకు
07765	కరీంనగర్-సిర్పూరు టౌన్ (పుష్‌పుల్)	08 నుండి 14 వరకు
17035	కాజీపేట-బల్లార్షా (బల్లార్షా ఎక్స్‌ప్రెస్)	07 నుండి 13 వరకు
17036	బల్లార్షా-కాజీపేట (కాజీపేట ఎక్స్‌ప్రెస్)	08 నుండి 14 వరకు

రెండో ఏఎన్‌ఎంలను క్రమబద్ధీకరించాలి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

రాష్ట్రంలో పనిచేస్తున్న 2వ ఏఎన్‌ఎంలను ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్ కార్యాలయ ఏఓ రఫత్ హుస్సేన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 20 సంవత్సరాల నుంచి చాలి చాలని వేతనాలు తీసుకుంటూ పేద, బడుగు, బలహీన వర్గాలతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేదలకు అందించడంలో అత్యంత కీలకపాత్ర పోషిస్తున్న 2వ ఏఎన్‌ఎంలను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని డిమాండ్ చేశారు. ఇటీవల జులై 26న ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిరంజీవి, 2వ ఏఎన్‌ఎంలు పుణ్యవతి, సంతోషి, రజిని, కవిత, సునీత, ప్రమీల, పద్మ, జ్యోతి, మంగ, గోదావరి, విజయలక్ష్మి, భూదేవి, మీనా, తులసి, వనిత, మేఘన, గీత, ఈశ్వరి పాల్గొన్నారు.

సమ్మెకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దతు



నవతెలంగాణ-మందమర్రి

గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఒయూ జాక్ చైర్మన్ దుర్గం భాస్కర్ మద్దతు తెలిపారు. మందమర్రి మండల కేంద్రంలో వనివారం 31రోజులుగా గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెలో ఆయన పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ నీళ్ల, నిధులు, నియామకాల కోసం సాధించుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ అధికారం లోకి రాకముందు రాష్ట్రంలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కార్మికులు ఉండరని అలా పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేస్తామని చెప్పి రెగ్యులర్ చేయకుండా వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నాడని దుయ్యబట్టారు. కేసీఆర్ చిన్నకొడుకుగా చెప్పుకునే బాల్క సుమన్‌కు గ్రామ పంచాయతీ కార్మికులు తమ సమస్యల చెప్పుకోవడానికి కూడా అవకాశం ఇవ్వడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ చైర్మన్ చిప్పకుర్తి శ్రీనివాస్, ఉద్యమకారుడు ఇబ్రహీం, ప్రవీణ్, సల్మాన్ పాషా, గోపాల్ పాల్గొన్నారు.

గవర్నర్ అలసత్వపై ఆర్టీసీ కార్మికుల నిరసన



నవతెలంగాణ-ఆసిఫాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ విలీనంపై పంపిన బిల్లును ఆమోదించకుండా ఆలస్యం చేస్తున్న గవర్నర్ తమిళిసై అలసత్వాన్ని నిరసిస్తూ ఆర్టీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు జిల్లా కేంద్రంలోని డిపో కార్యాలయం ఎదుట ఆరు గంటల నుండి 8 గంటల వరకు బస్సులు బయటకు వెళ్లకుండా కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ విలీన నిర్ణయం తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. దీనికి వెనక్కి తగ్గకుండా అమలు పరచాలని కోరారు. గవర్నర్ బిల్లును వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల రెగ్యులరైజేషన్ విధానాన్ని ఆమోదించాలన్నారు. లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు భూసి బాపు, ఆర్‌పీ. సింగ్, వెంకన్న, సిహెచ్ఎస్ రెడ్డి, ముత్తన్న రవీందర్, ప్రేమ్ సింగ్, నాగభూషణం, దేవేంద్రకుమారి, సంధ్య, మంజుల, ప్రేమల, లక్ష్మి పాల్గొన్నారు.

ఉద్యోగులకు ప్రోత్సాహక బహుమతులు అందజేత

నస్పూర్ : శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-న్యూటెక్ గని వద్ద శనివారం నిర్వహించిన కార్యక్రమంలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 'సీ' రిలే ఉద్యోగులకు ప్రోత్సాహక బహుమతులు గ్రూపు ఏజెంట్ మాలోత్ రాముడు, గని ఎస్ఓఎం ఇ.స్వామిరాజు అందజేశారు. ఈ సందర్భంగా ఏజెంట్ మాలోత్ రాముడు, ఎస్ఓఎం ఇ.స్వామిరాజు మాట్లాడుతూ నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోవడంలో ఉద్యోగులు చేస్తున్న కృషి, పట్టుదలను కొనియాడారు. ఉత్పత్తి, ఉత్పాదకతలో ఆర్కే-న్యూటెక్ గని ఉద్యోగులు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో వారు ముందుకు సాగాలని సూచించారు. ఉద్యోగుల మధ్య ఉండే పోటీతత్వం అధికోత్పత్తికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గని రక్షణాధికారి కొట్టె రమేష్, పిట్ కార్యదర్శి ఎం.జంపయ్య, పిట్-ఇంజినీర్ రాజగోపాలచారి, వెంటిలేషన్ అధికారి శంకర్, సర్వే అధికారి పిచ్చేశ్వర్‌రావు, అండర్ మేనేజర్లు సాత్విక్, చంద్రమౌళి, హెచ్ఎం ల్యాగల శ్రీనివాస్ పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్
2
ఆదివారం 06 ఆగస్టు 2023

గుడుంబా విక్రయిస్తున్న వ్యక్తి బైండోవర్

నవ తెలంగాణ- ఖానాపూర్

గుడుంబా విక్రయిస్తున్న ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసి బైండోవర్ చేసినట్టు ఎక్సైజ్ సీఐ సంపత్ కృష్ణ , ఎస్ఐ రాయబారపు రవికుమార్ తెలిపారు. ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ జి.శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు ఖానాపూర్ మండలంలోని చింతల్‌పేట, బాదన్‌కుర్తిలో తనిఖీలు నిర్వహిస్తుండగా శేకర్ నిషేధిత గుడుంబా అమ్ముతుండగా పట్టుకున్నట్లు తెలిపారు. అతని వద్ద సుమారు ఐదు లీటర్లు గుడుంబా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం నిందితుడు మళ్ళీ ఇలాంటి నేరం చేయకుండా సత్ప్రవర్తన కలిగి ఉండేందుకు గాను స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో సిబ్బంది రషీద్, ప్రకాశ్, గౌతం, రవీందర్, కల్పన పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ-లక్ష్మణచాంద



పంట రుణాలు మాఫీ చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని మండల ఇన్‌చార్జి సురేందర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చామన్‌పల్లి గ్రామంలో సీఎం కేసీఆర్, మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి చిత్ర పటాలకు బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడ్వాల పద్మ రమేష్, జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, సర్పంచ్ పడిగేల గంగాధర్, ఎంపీటీసీ అనిత సురేష్, జహీర్, బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాలి



నవతెలంగాణ- ఇచ్చోడ

విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాలని జిల్లా నోడల్ అధికారి రామేశ్వర్ అన్నారు. శనివారం ఇచ్చోడ మండల కేంద్రంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ శిక్షణలో భాగంగా సబ్జెక్టుకు రెండు రోజుల చొప్పున ట్రైనింగ్ జరుగుతోందని తెలిపారు. తెలుగు సబ్జెక్టు శిక్షణ ముగింపు సందర్భంగా జిల్లా నోడల్ ఆఫీసర్ రామేశ్వర్ హాజరై ఉపాధ్యాయులతో మాట్లాడుతూ సబ్జెక్టు పై ఎంత నేర్చుకుంటే అంతకు మించి విద్యార్థులకు చెప్పవచ్చని తెలిపారు. టీఎస్ యుటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి శ్యామ్‌సుందర్ మాట్లాడుతూ శిక్షణ ఉపాధ్యాయులకు చాలా ఉపయోగంగా ఉందని, పాఠశాల స్థాయిలో అమలు జరిపితే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ ఎంఈఓ ఉదయ్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇండ్లు, భూములు ఉన్నవారికే డబుల్ డబుల్ బెడ్ రూమ్‌లు

నవతెలంగాణ-ఖానాపూర్

భూములు, ఇండ్లు ఉన్నవారికి డబుల్ బెడ్ రూమ్‌లు ఇచ్చారని శనివారం బీజేపీ నాయకులు మాజీ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, నాయకులు నాయని సంతోష్ అన్నారు. శనివారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాని, నిజమైన అర్హులతో మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో అన్ని అర్హతలు ఉన్నవారికి డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వకుండా, భూములు, ఇండ్లు, ఉద్యోగాలు ఉన్నవారికి డబుల్ బెడ్ రూమ్‌లు పంపిణీ చేశారని అన్నారు. నిజమైన అర్హులకు అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డబుల్ బెడ్‌రూంలో పంపిణీపై వెంటనే రీసర్వే చేసి అనర్హులను తొలగించాలని, లేని పక్షంలో జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేస్తామని అన్నారు. వారం రోజుల్లో సమస్యను పరిష్కరించకుంటే వారం తర్వాత డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై హైదరాబాద్ కమిషనర్‌కు, ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

అమృత్ భారత్ స్టేషన్ కింద ఎంపిక కావడం హర్షనీయం

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ఆదిలాబాద్ రైల్వే స్టేషన్ అమృత్ భారత్ స్టేషన్ కింద ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసినిరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని రైల్వేస్టేషన్‌ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదిలాబాద్ చరిత్ర తెలిసేలా రైల్వే స్టేషన్‌ని రూపొందించాలని సూచించారు. స్థానిక ఎంపీ సోయం బాపురావు కృషి వల్ల రూ.17 కోట్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు. దీనివల్ల ప్రయాణ సౌకర్యాలతో పాటు రైల్వే స్టేషన్ సమీప కాలనీ వాసుల సమస్యలు సైతం పరిష్కారం అవుతాయని అన్నారు. రైల్వే సమస్యలపై పలుమార్లు అధికారులకు విన్నవించిన విషయాన్ని సైతం గుర్తు చేశారు. ఆమె వెంట రైల్వే బోర్డు మెంబర్ జీవి రమణ, నాయకులు క్రాంతి కుమార్, సతీష్ రెడ్డి,గన్నోజీ విజయ్, కాంత, సరిత, రోహిదాస్, సందీప్ ఉన్నారు.

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఆదివాసి భవన్ లో గొండ్వాన గణతంత్ర పార్టీ జిల్లా నాయకులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షుడు కొడప సోనేరావు మాట్లాడుతూ.. ఈనెల 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రతి గ్రామంలో జెండా కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆదివాసులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు,విద్యార్థినీ విద్యార్థులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని కోరారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు తుమ్రం చందర్‌షావ్, జిల్లా నాయకులు రాయిసిడాం గంభీర్, గేడం విశ్వనాథ్, సిడాం నందు, ఆశన్న పాల్గొన్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



నవతెలంగాణ-తలమడుగు

మండల కేంద్రంలోతల్లిపాల వారోత్సవాల కార్యక్రమాల లో భాగంగా శనివారం మండల కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అభివద్ధి అధికారి రమాకాంత్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యుడు హరీష్ లు మాట్లాడుతూ మహిళలు నెల తప్పిన నుండి బాలింత అయ్యేవరకు వైద్యుల సలహాతో పాటు అన్ని జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీ ప్రోటీన్ విటమిన్ గల ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకున్నట్లయితే తల్లితోపాటు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీ స్త్రీలతో పాటు బాలింతలకు సైతం అనేక రకాల వైద్య సదుపాయంతో పాటు ఆహారాన్ని కూడా జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని అంగన్వాడి కేంద్రాలకు వెళ్లి సద్వినియోగపరచుకోవాలని కోరారు. పుట్టిన ప్రతి బిడ్డకు ముర్రపాలు తప్పకుండా తాగించాలని తల్లులను కోరారు. రెండు సంవత్సరాల వరకు పిల్లలకు తప్పకుండా పాలు పట్టించాలని కోరారు. గర్భిణి బాలింత లు ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబరచాలని కోరారు . ఆరోగ్యం పట్ల ఏమైనా అనుమాలు ఉన్నట్లయితే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. అనంతరం అన్నప్రాస కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లిపాల వార త్సవాలలో గ్రామ సర్పంచ్ కళ్యా%శీ% కరుణాకర్ రెడ్డి , సిడిపిఓ నర్సమ్మ, సూపర్వైజర్ విజయ, జిల్లా బి ఆర్ఎస్ నాయకురాలు కాటేపల్లి సునీత రెడ్డి, అంగన్వాడి ఉపాధ్యాయురాలు మంజుల, రమణ, పద్మ, గర్భిణీ స్త్రీలు బాలింతలు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద : తల్లిపాలతోనే శిశువుకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యవతి అన్నారు. శనివారం మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కనకపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన వారోత్సవాలలో ఐ సీడీఎస్ సూపర్‌వైజర్ హజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి పాలు శిశువులో రోగనిరోధక శక్తిని పెంపొందింపజేస్తుందని అన్నారు. తల్లిపాలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అధిక ధరలకు ఎరువుల విక్రయం

- బస్తా యూరియా రూ.400..కాంప్లెక్స్ ఎరువులు రూ.1200
- ముత్నూర్‌లో యదేచ్ఛగా సాగుతున్న దందా
- పట్టించుకోని వ్యవసాయ అధికారులు



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండలంలో వ్యాపారుల దోపిడి మితిమీరిపోతోంది. ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తూ అమాయక రైతులను నిలువు దోపిడికి గురిచేస్తున్నారు. ముత్నూర్‌లో తొమ్మిది ట్రేడర్స్ దుకాణాలు ఉండగా వారంతా సిండికేట్‌గా ఏర్పడి అధిక ధరలకు ఎరువులను అమ్మి అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారు. కొందరు దళారులు ఎరువులను గోదాముల్లో డంపు చేసుకుని కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు.రైతులు యూరియా, 20:20:0:13 వంటి ఎరువుల కోసం వెళ్తే యూరియా కొరత ఉందని..అసలే దొరకడం లేదని రైతులకు చెబుతున్నారు.మీకు ఎన్ని బస్తాలు కావాలి? కేవలం ఓ పది బస్తాలు మాత్రమే ఉన్నాయి. కావాలంటే రూ.350 నుంచి రూ.400 వరకు చెల్లిస్తే విక్రయిస్తున్నారు. రైతును బట్టి ధర చెపుతున్నారు.బిల్లు మీద మాత్రం రూ.270 రాసి అధిక డబ్బులు తీసుకుంటున్నారు. ఎవరికి చెప్పవద్దంటూ ముందు జాగ్రత్త వహిస్తున్నారు. ఇక చేసేదేమీలేక రైతులు బస్తా యూరియాకు రూ.100 నుంచి రూ.130 వరకు అధికంగా చెల్లిస్తున్నారు.ఇలా వ్యాపారులు వంద బస్తాల వెనుక రూ.8 వేల నుంచి రూ.10 వేల వరకు అక్రమంగా సంపాదిస్తున్నారు. ఈ వ్యాపారం చాపకింద నీరులా సాగుతున్నా టాస్క్‌ఫోర్స్, వ్యవసాయశాఖ అధికారులు దృష్టిసారించడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. స్థానిక అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. వ్యాపారుల ధనదాహం కారణంగా గిరిజన రైతులు మోసపోవాల్సి వస్తోంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అధిక ధరలకు కళ్లెం వేయాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై జిల్లా వ్యవసాయశాఖ అధికారి పుల్లయ్యను వివరణ కోరగా శుక్రవారం మండల కేంద్రంలోని కొన్ని ఫెర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశామన్నారు.త్వరలోనే ముత్నూర్ లోని షాపులను తనిఖీ చేస్తానని చెప్పారు.

డీలర్లతో కుమ్మక్కైన అధికారులు



పెస్టిసైడ్స్ డీలర్లతో టాస్క్ ఫోర్స్,వ్యవసాయ శాఖ అధికారులు మామూళ్లకు ఆశపడి వారితో కుమ్మక్కవుతున్నారు. వివిధ పత్రికల్లో వార్త లు వచ్చిన తర్వాతనే నామ మాత్రంగా తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారు. ఏ ఒక్క డీలర్‌పై కూడా ఇంతవరకు కఠిన చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో అధికారులు తనిఖీలు చేయడం లేదు. దీంతో రైతులు ఆర్థికంగా ఎంతో నష్టపోవాల్సి వస్తోంది.

బొర్రన్న, రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ సర్వసాధారణం

- వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న ఎస్పీ



నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ సర్వసాధారణమని జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి అన్నారు. ఇటీవలే సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లా నుండి ఇతర జిల్లాలకు బదిలీ అయిన ఆదిలాబాద్ అదనపు ఎస్పి పరిపాలన ఎస్ శ్రీనివాసరావు, ఇద్దరు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, బి శ్రీపాల్ లకు శనివారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముగ్గురు అధికారులకు పూలమాలలు శాలువాతో ఘనంగా సత్కరించి బహుమతులు అందజేసి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా కు సంబంధించిన పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొని ముగ్గురు అధికారులపై వారితో ఉన్న అనుబంధం పై విధులలో వారు చూపించే అంకితభావం, సమయపాలన, విధుల పట్ల శ్రద్ధ, సిబ్బంది పట్ల తీసుకునే నిర్ణయాలు, వారి ఆలోచన విధానాన్ని, పరిపాలన విధానంపై, వారు చేసిన కషిని కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగంలో బదిలీలు సర్వసాధారణమని ప్రతి ఉద్యోగి తన జీవితంలో ఎన్నో ప్రదేశాల్లో విధులను నిర్వర్తిస్తూ ముందుకు సాగుతుంటాడని తెలియజేశారు. అందులో ముఖ్యంగా పోలీసు ఉద్యోగం అనేది 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ నిరంతరం విధులను నిర్వర్తించవలసి వస్తుందని తెలిపారు. జిల్లాలో ఎల్లవేళలా పోలీసు అప్రమత్తంగా ఉంటూ నిరంతరం బందోబస్తు నిర్వహిస్తూ ప్రజలకు ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించేలా చూడడానికి పోలీసులు ఎంతగానో కషి చేయవలసి వస్తుందని, జిల్లా పోలీసులు సరైన సమయంలో స్పందించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులను నిర్వర్తించవలసి వస్తుందని తెలిపారు. అదనపు ఎస్పీ పరిపాలన ఎస్ శ్రీనివాసరావు మదు స్వభావం కలిగిన వ్యక్తి ఆదిలాబాద్ జిల్లాలో మూడు సంవత్సరముల పాటు పోలీస్ కార్యాలయం పరిపాలన అధికారిగా విధులను సమయపాలనతో, ఎటువంటి ఆటంకం లేకుండా, ఎవరితో ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో సర్వీసును పూర్తి చేసి బదిలీ అవుతున్నారని తెలిపారు. అదేవిధంగా ఇరువురు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, బి శ్రీపాల్ ఆదిలాబాద్ ఎఆర్ హెడ్ కోటర్స్ లో హెడ్ క్వార్టర్ ఇన్చార్జిగా, ఎంటిఓ గా, స్పెషల్ పార్టీ హెూంగార్డ్ ఆర్ ఐ గా విధులు నిర్వహించి ఆదిలాబాద్ హెడ్ క్వార్టర్స్ లో గత సంవత్సరం నిర్వహించిన పోలీసు నియామక ప్రక్రియలలో చురుకుగా పాల్గొని ఆదిలాబాద్ లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయడంలో కీలకపాత్ర పోషించినందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పి డిటిసి సి సమయ్ జాన్ రావు, డీఎస్పీలు వి ఉమేందర్, సిహెచ్ నాగేందర్, పి శ్రీనివాస్, జిల్లా ఎస్ఐలు సిఐలు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు రిజర్వ్ సిబ్బంది పాల్గొన్నారు.

అన్ని విధాలా అండగా తెలంగాణ ప్రభుత్వం



నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు కావడం లేదని, స్థానిక నాయకులు మాత్రం రాజకీయ పబ్బం గడుపుకోవాలన్న దురుద్దేశంతో ప్రభుత్వంపై అనవసర విమర్శలు చేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. దివ్యాంగులకు అందిస్తున్న పెన్షన్ ను మరో వెయ్యి రూపాయలకు పెంచుతూ ఇటీవల ప్రభుత్వం నిర్ణయం తీసుకోగా.. ఈనెల నుండే వారి ఖాతాల్లో 4016 రూపాయల పెన్షన్ జమ అయింది. ఈ నేపథ్యంలో దివ్యాంగులు హర్షం వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించుకున్నారు. బ్యాండు మేళాల నడుమ పట్టణంలోని పలు వార్డులకు చెందిన దివ్యాంగులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ప్రాంగణంలో ముఖ్యమంత్రి కెసిఆర్, ఎమ్మెల్యే జోగురామన్నల ఫ్లెక్సికి పాలాభిషేకం చేసి కతజ్ఞతలు తెలియచేశారు. మున్సిపల్ చైర్మన్ ను ఘనంగా సత్కరించి మిటాయిలు తినిపించారు. తమకు అన్ని విధాలా అండగా నిలుస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటామని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ... గతంలో అయిదు వందల రూపాయలు ఉన్న పెన్షన్‌ను ప్రభుత్వం దశల వారిగా పెంచుతూ తాజాగా 4016 రూపాయలు అందించాలన్న నిర్ణయం తీసుకుందని, ఈ నెల నుండే దివ్యాంగుల ఖాతాల్లో పెంచిన పెన్షన్ నగదు జమ అయిందని తెలిపారు. దివ్యాంగులకు చేయూతను అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం వారికి అన్ని విధాలా అండగా నిలుస్తోందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, అధికార ప్రతినిధి బైన్వార్ గంగారెడ్డి, నాయకులు సాజిదోద్దీన్ లతో పాటు పెద్ద ఎత్తున దివ్యాంగులు పాల్గొన్నారు.

పభుత్వం పంట నష్టపరిహారం అందించాలి



నవతెలంగాణ- ఖానాపూర్

రైతులకు ప్రభుత్వం పంట నష్టపరిహారాన్ని వెంటనే ఇవ్వాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్) మండల కార్యదర్శి మైస్రం నాగోరావు అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఖానాపూర్ మండలం దేవునిగూడెం గ్రామంలో ఆదివాసీ గిరిజన సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వర్షపాతం వరదల వల్ల అనేక పంటలు నష్టపోయాయని అన్నారు. త్రీఫేస్ కరెంటు పెండింగ్లో ఉన్నాయని వెంటనే త్రీఫేస్ కరెంటును ప్రారంభించాలని సూచించారు. ఉపాధి కూలీల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఆదివాసులు ఏ దేశంలో ఏ ప్రాంతంలో నివసిస్తున్నా ఆదివాసీలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని అన్నారు. ఆదివాసులు పరస్పరం సహకరించుకొని అభివృద్ధి చెందాలంటే ఒక రోజు ఒక వేదిక ఉండాలని ఐక్యరాజ్యసమితి కేటాయించిన తేదీ ఆగస్టు 9 అని అన్నారు. అభివృద్ధి పేరు తోటి ఆదివాసుల మనుగడను ప్రశ్నార్థకం చేయొద్దని ఆదివాసుల ఎదుగుదలకు పాటుపడే పడే విధంగా ఉండాలని అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ ఆత్రం బలవంతరావు, మెస్రం నాగరాజ్, మడవి నాసిక్ , మేస్రం శేఖర్, ఆత్రం సీతా బాయి, మేస్రం భీం భాయ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌ను సందర్శించిన తహసీల్దార్

నవతెలంగాణ-దస్తురాబాద్

మండలంలోని మల్లాపూర్ గ్రామపంచాయతీలో గల పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ కేంద్రాన్ని శనివారం మండల తాసిల్దార్ యం డి. జాకిర్ సందర్శించారు. అనంతరం ఆశ్రమ పాఠశాలలో రోజువారి విద్యార్థుల "మెనూ" పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆహారం పట్ల నిర్లక్ష్యం వహించద్దని అన్నారు. ఆయన వెంట ఆర్ ఐ గంగన్న, పంచాయతీ కార్యదర్శి రవీందర్, వీఆర్ఏలు, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీవోస్



నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తాను ఆదిలాబాద్ టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో సభ్యులు పట్టణంలోని ఆమె కార్యాలయంలో శనివారం కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కషి చేస్తానని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ యూనియన్ ప్రతినిధులకు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు సంద అశోక్, ప్రధాన కార్యదర్శి ఎడ్ల నవీన్ కుమార్, తిర్మల్ రెడ్డి, గుజరాత్ గోపి, రాజేశ్వర్, నూర్ సింగ్, ఓం ప్రసాద్, యూనిట్ ప్రెసిడెంట్ అడప మహేందర్, కార్యదర్శి కొమ్రే అరుణ్ కుమార్, రూరల్ యూనిట్ ప్రెసిడెంట్ అసూరి ప్రవీణ్, కార్యదర్శి దత్తు , మేదరి నవీన్, సాయి, చంద్రశేఖర్ , విజయ్ పాల్గొన్నారు

తూము మరమ్మతులు చేపట్టాలి

నవతెలంగాణ-దిలావర్‌పూర్



మండల కేంద్రంలోని కొత్తచెరువు తూము మరమ్మతులు చేయించాలని స్థానిక రైతులు మండల తహసిల్దార్ కార్యాలయంలో శనివారం డిప్యూటీ తహసిల్దార్ పుష్పకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మాడేగాం గ్రామంలోని మిషన్ భగీరథ వధా నీరు చెరువులోకి చేరుతుండటంతో చెరువు సామర్థ్యం మేర నీటితో నిండిపోయి, తూము సరిగా లేకపోవడంతో చెరువులోని నీరు అంతా పంట పొలాల్లోకి చేరడంతో వ్యవసాయానికి ప్రతికూలంగా మారిందని, దీంతో పంటలు పండించడానికి వీలు లేకపోవడంతో కూలీ పనులకు వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తపరిచారు. తూము మరమ్మతులు చేయిస్తే మా భూములలో మేమే పంటలు పండించుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. త్వరితగతిన మరమ్మతులు చేయించి మా పంటలను కాపాడాలని రైతులు వేడుకున్నారు. డిప్యూటీ తహసీల్దార్ మాట్లాడుతూ సమస్యను ఇరిగేషన్ అధికారులకు తెలియజేసి, ఉన్నతాధికారులతో చర్చించి తూము మరమ్మతుల పనులు పూర్తి చేసేందుకు త్వరితగతిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రైతులు కొత్తపాటి పందరి,దనె ముత్యం, నటరాజశేఖర్, ఎడ్లన్నోళ్ల ముత్యం, కొంద్ర ముత్యం, దనె సుధాకర్, రమణ, మార్గం రాములు, రాజన్న, ముత్యం తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్‌కు మంజూరైన డయాలసిస్ సెంటర్

నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ వైద్య విధాన పరిషత్ హాస్పిటల్‌లో ఎట్టకేలకు డయాలసిస్ సెంటర్ మంజూరు అయింది.ఈ మేరకు శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా స్థానిక బీఆర్ఎస్ నాయకులు సీఎం కేసీఆర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావుకు, ఎమ్మెల్యే రేఖా నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

డీఆర్డీఓ ఏపీడీ ఔదార్యం



నవతెలంగాణ-లక్ష్మణచాంద

మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల రాచాపూర్ పాఠశాలలో లక్ష్మణచాంద జెడ్పీటీసీ ఓస రాజేశ్వర్ కుమారుడు ఓస ప్రసాద్ తన జన్మదినం పురస్కరించుకొని శనివారం విద్యార్థులకు డ్రింకింగ్ వాటర్ బాటిల్‌లను ఉచితంగా అందజేశారు. పై చదువులు చదువుకునేవారు ఆర్థికంగా ఎవరికైనా ఇబ్బందులు ఉంటే వారి ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని తెలియజేశారు. అనంతరం ఓస ప్రసాద్‌ని ప్రిన్సిపల్ సంతోష్ కుమార్, ఏటీపీ నారాయణ, నాగరాజు, కాశీనాథ్ ఘనంగా సన్మానించారు.

బీజేవైఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో వినతి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, నిరుద్యోగ భృతి రూ. 3 వేలను వెంటనే చెల్లించాలని బీజెవైఎం రాష్ట్ర కార్యదర్శి రాళ్లబండి మహేందర్ డిమాండ్ చేశారు. ఈ విషయమై శనివారం కలెక్టరేట్‌లో ఏఓ ను కలిసి వినతిపత్రం అందించారు. ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలో రాష్ట్రంలోని నిరుద్యోగులకు ప్రతినెల రూ.3016 నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించిందన్నారు. ఎన్నికలు ముగిసి గద్దెనెక్కిన బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతిని విస్మరించిందన్నారు. వినతిపత్రం అందించిన వారిలో నాయకులు మద్నే సురేందర్, శివకుమార్ బబ్లు , సచిన్, నిఖిల్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్ రైల్వే స్టేషన్ కు మహర్దశ

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ఆధునికీకరణకు రూ.17.8 కోట్ల నిధులతో చేపట్టనున్న పనులకు వర్చువల్ ద్వారా ప్రధాని నరేంద్ర మోదీ శంఖుస్థాన చేపట్టనున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ అన్నారు. ఆదివారం జరగవలసిన కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లను శనివారం నాయకులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పలు పట్టణాల్లో రైల్వే స్టేషన్లను ఆధునికీకరణలో భాగంగా ఆదిలాబాద్ పట్టణ రైల్వే స్టేషన్ కు మహర్దశ పట్టనుందన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు అందనున్నాయని అన్నారు. ఇందుకు కృషి చేసిన ఎంపీ సోయం బాపురావు, కేంద్ర రైల్వేశాఖ మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రైల్వే స్టేషన్‌కు అవతల ఉన్న మహాలక్ష్మి వాడ, క్రాంతినగర్, భాగ్యనగర్ కాలనీల ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బీజేపీ నాయకులు చేసిన విజ్ఞప్తులకు స్పందించిన కేంద్ర రైల్వే శాఖ నిధులు విడుదలకు సిద్ధమయ్యిందన్నారు. రైల్వేస్టేషన్‌ను పర్యవేక్షించిన వారిలో జిల్లా నాయకులు రైల్వే బోర్డు మెంబర్ జీవి రమణ, నాయకులు జోగు రవి, దినేష్ మాటోలియ, రాళ్లబండి మహేందర్, మయూర్ చంద్ర, ముకుందరావు, మహేందర్, శివ, సురేందర్, సచిన్ ఉన్నారు.

ఆయిల్ పామ్ సాగు లాభదాయకం

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్



ఆయిల్ పామ్ సాగు లాభదాయకమని జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండలంలోని జగన్నాథ్‌పూర్ గ్రామంలో ఆయిల్ పామ్ పంటలను పరిశీలించారు. ఆయిల్ పామ్ పంటకు చీడ, పీడల నష్టం ఎక్కువగా ఉండదని, శాశ్వత పంట అని, నాటిన మూడు సంవత్సరాల నుండి 30 సంవత్సరాలపాటు దిగుబడి నిస్తుందని ఆయన అన్నారు. రైతులు ఎక్కువ సంఖ్యలో ఆయిల్ పామ్ సాగుకు ముందుకు వచ్చి, మంచి దిగుబడితో లాభాలు ఆర్జించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ యువరాణి, ఏటీఎం శ్రీనివాస్, రైతు హన్మంతు పాల్గొన్నారు.

విద్యార్థిని విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

నవతెలంగాణ-నస్పూర్

సీసీసీలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా శనివారం విద్యార్థినీ విద్యార్థులకు భారతదేశ స్వాతంత్ర్య పోరాటం అనే అంశముపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కె.రమేష్, పార్వతి, షమీనా బేగం, పి సంపత్ కుమార్ పాల్గొన్నారు.



గ్రామ స్థాయిలో పరిపాలన సౌలభ్యం

- జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కోవలక్ష్మి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

రాష్ట్ర ప్రభుత్వం గ్రామస్థాయిలోకి పరిపాలన అందుబాటులోకి తీసుకువచ్చిందని అన్ని రకాల మౌలిక సౌకర్యాలు కల్పిస్తుందని జిల్లా పరిషత్ చైర్పర్సన్ కోవలక్ష్మి పునరుద్ఘాటించారు. మండలంలోని మోతుగూడ గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాన్ని జడ్పీటీసీ నాగేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విజయం సాధించిందన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మౌలిక వసతుల కల్పనలో వినూత్న అధ్యాయం ప్రారంభమైందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాయకులు వినోద్ పాల్గొన్నారు.

నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఉద్యోగ నియామకాల ప్రక్రియ సరైన విధంగా చేపట్టని రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఎలగతి సుచిత్ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఏఓ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ఖాళీలు భర్తీ చెయ్యాలన్నారు. నిరుద్యోగ బృతి నెలకు రూ.3,016, ఇప్పటివరకు 56 నెలల మొత్తం రూ.1,68,896 మొత్తాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే నిరుద్యోగ యువకుల పక్షాన పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వాంకిడి మండల అధ్యక్షుడు వికాస్, ఉపాధ్యక్షుడు సాయి కిరణ్, సాయి పాల్గొన్నారు.

ఏఓకు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-వాంకిడి

బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భానుప్రకాష్ పిలుపు మేరకు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఎలుగటి సుచిత్ ఆధ్వర్యంలో శనివారం ఏఓకు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చడం లేదన్నారు. తెలంగాణ యువత పోరాడి ప్రాణ త్యాగాలు చేసి సాధించిన రాష్ట్రంలో 10 ఏండ్లు గడుస్తున్నా ఉద్యోగ నియామకాలు లేక నిరుద్యోగ బృతిపై ఎలాంటి నిధులు విడుదల చేయకుండా నిరుద్యోగులను మోసం చేస్తున్నారని, వెంటనే ఉద్యోగాల నియామకాలను భర్తీ చేయాలని, నిరుద్యోగ బృతి చెల్లించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆయనతో పాటు బీజేవైఎం అధ్యక్షుడు వికాస్, ఉపాధ్యక్షుడు సాయికిరణ్, సాయి, యువమోర్చా నాయకులు పాల్గొన్నారు.

నవెగూడలో పర్యటించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-వాంకిడి

మండలంలోని నవెగూడ గ్రామంలో శనివారం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ థివారి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. అనతరం గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో చేపడుతున్న మన ఊరు మన బడి పనులను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, విద్యార్థులు ఎక్కువ మంది పాఠశాలకు వచ్చే విధంగా అందరు కృషి చేయాలన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీఓ శివకుమార్, ఏపీఓ స్రావన్ ఉన్నారు.

ఉచిత వైద్యశిబిరం

నవతెలంగాణ-కౌటాల

మండలంలోని గుడ్లబోరి గ్రామంలో శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. గ్రామంలోని పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రాందాస్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు పంపిణీ



నవతెలంగాణ-కౌటాల

మండలంలోని వీర్దండి గ్రామంలో శనివారం పశు వైద్యాధికారి శ్రీకాంత్ ఉచిత పశు వైద్యశిబిరం నిర్వహించి పశువులకు, గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మడావి రేణుక, వైద్యసిబ్బంది రాజన్న, సందీప్, భిక్షపతి, శోభన్ పాల్గొన్నారు.

బలమైన సాక్షాలు ఉంటే నేరస్తునికి శిక్ష

- అటవీ అధికారులకు చట్టాలపై అవగాహన ఉండాలి
- జిల్లా సీనియర్ కోర్టు జడ్జి కే. ప్రభాకర్ రావు

నవతెలంగాణ-జన్నారం

నేరస్తునికి శిక్ష పడాలంటే బలమైన సాక్షాలు ఉండాలని జిల్లా సీనియర్ కోర్టు జడ్జి కే.ప్రభాకర్ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అటవి శాఖ కమిటీ హాల్‌లో జిల్లా న్యాయ సేవా సమితి మంచిర్యాల వారి ఆధ్వర్యంలో "న్యాయస్థానం-అందరికీ న్యాయం" కార్యక్రమంలో భాగంగా జిల్లా అటవీ శాఖ ఫీల్డ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కమ్ సెక్రటరీ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ మంచిర్యాల, లక్షెట్టిపేట సినియర్ కోర్టు జడ్జి ఉదయ్ కుమార్, సివిల్ జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్‌లతో కలిసి





ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రముఖ న్యాయవాది ప్రవీణ్ భార్గవ్ ఆన్లైన్లో ప్రొజెక్టర్ ద్వారా అటవీశాఖ అధికారులకు అటవీ చట్టాలపై సెక్షన్లపై పూర్తిగా అవగాహన కల్పించారు. కేసులు పటిష్టంగా నిలబడాలంటే సాక్షాలు గట్టిగా ఉండాలన్నారు. కేసులు వేసేటప్పుడు ఛార్జ్‌శీట్ కంప్లైంట్ విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే దానిపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి శివ్, ఆశిష్ సింగ్, మంచిర్యాల చెన్నూరు బెల్లంపల్లి అటవీ అధికారులు, మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్తపెల్లి సత్తయ్య లక్షెట్టిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే సురేందర్ పాల్గొన్నారు.

సైబర్ మోసాలుపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-మందమర్రి

మందమర్రి పట్టణంలోని కేజీబీవీ స్కూలు నందు విద్యార్థులకు ఉమెన్ సేఫ్టీ, సైబర్ మోసాలు, ట్రాఫిక్ రూల్స్‌పై మందమర్రి సీఐ మహేందర్‌రెడ్డి అధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాలు, వేధింపులు ఉమెన్ సేఫ్టీ, షీ టీమ్స్ యొక్క ఉపయోగాలు తెలిపారు. తాత్కాలిక ఆనందాల కోసం ప్రలోభాలకు, ఆకర్షణలకు గురై బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని, విద్యార్థి దశ నుంచే మంచి లక్ష్యాలు అలవర్చుకొని పట్టుదలతో కష్టపడి ఉద్యోగాలు సంపాదించుకోవాలని చదువు వలనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని విద్యార్థులకు సీఐ సూచించారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడంతో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని, మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని, ఇంటికి వెళ్ళాక



తల్లిదండ్రులకు, బంధువులకు, చుట్టూ ప్రక్కల వారికి, మీ గ్రామంలలో కూడా సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలన్నారు. ట్రాఫిక్ రూల్స్, రోడ్ సేఫ్టీలపై ప్రతీ ఒక్కరికీ అవగాహన ఉండాలని, అందరూ హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్సై చంద్రకుమార్ పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని విభాగాలను, రికార్డులను, ఇన్ పేషెంట్, అవుట్ పేషంట్ వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వైద్యాధికారులు, వైద్యులు, స్థానికంగా ఉంటూ విధులలో సమయపాలన పాటించాలని తెలిపారు. అనంతరం వాంకిడి మండలంలోని జైత్‌పూర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి కార్యాలయ రికార్డులు, గ్రామంలోని డంపింగ్ యార్డు, వైకుంఠ దామాలను పరిశీలించారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి నిత్యం ఇంటింటికి తిరిగి తడి పొడి చెత్తలను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డులకు తరలించాలని సూచించారు. అనంతరం బంబారా, నవేగూడ గ్రామపంచాయతీ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ



చేశారు. గ్రామాలలో క్లోరినేషన్ ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీటిని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిండెంట్ చెన్నకేశవులు, ఎంపీడీఓ శశికళ, మండల పంచాయతీ అధికారి ప్రసాద్ పాల్గొన్నారు.

ఖైదీల కేసుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా జడ్జ్ ఎంవీ రమేష్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఖైదీలకు సంబంధించిన నమోదు అవుతున్న వివిధ కేసుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా జడ్జి ఎంవీ రమేష్ తెలిపారు. జిల్లా కోర్టులోని తన కార్యాలయంలో "ఖైదీల విచారణ కమిటీ" సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైలులో ఉన్న ఖైదీలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న కేసులకు సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. 41ఏ సీపీసీ కింద నోటీసులు ఇచ్చిన కేసుల్లో అనుమానితులను వ్యక్తిగత పూచికత్తుపై వదులుతున్నప్పుడు వారి ప్రవర్తన అంచనా వేయాలన్నారు. ఎన్‌బీడబ్ల్యూ కేసులలో నిందితులు రానిపక్షంలో జమానతు వారికి నోటీసులు ఇవ్వాలన్నారు. సీపీసీ 82, 83 కింద ఉన్నవారికి సంబంధించిన ఆస్తి వివరాలను రెవెన్యూ శాఖ నుండి తీసుకోవాలన్నారు. జిల్లాలో నేరాల అదుపు కోసం ఎప్పటికప్పుడు అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)



దాసరి వేణు, జిల్లా ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు సురేష్, రమేష్, జైలు సూపరింటెండెంట్ ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

ఆర్టీసీ జేఏసీ నాయకుడు గుండెపోటుతో మృతి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆర్టీసీ కార్మికులు ఎన్నో సంవత్సరాల నుండి ఇబ్బందులు పడుతూ పోరాటాలు చేస్తున్నారు. చివరకు రాష్ట్ర ప్రభుత్వం విలిన ప్రక్రియకు నిర్ణయం తీసుకోవడంతో కార్మికుల్లో ఆనందం వెల్లివిరిసింది. అది ఎంతో కాలం నిలవకుండానే డ్రైవర్ బూసి బాపు(50) గుండెపోటుతో మృతి చెందడం కార్మికుల్లో విషాదాన్ని నింపింది. బాపుకు భార్య గౌరు, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆర్టీసీ జేఏసీ నాయకుడిగా 2019లో ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ అన్ని సంఘాలు ఏకమై జేఏసీగా ఏర్పడి 35 రోజులుగా వివిధ రకాల నిరసన కార్యక్రమాలు నిర్వహించగా దానికి అధ్యక్షునిగా బూసి బాపు వ్యవహరించారు. ఆర్టీసీ కార్మికుల కోసం ఎటువంటి పోరాటానికైనా సిద్ధమని ఆనాడు ప్రకటించిన ఆయన విలిన ప్రక్రియ పూర్తయ్యే నాటికి తమ మధ్య లేకుండా పోవడాన్ని కార్మికులు జీర్ణించుకోలేకపోతున్నారు. శనివారం రాష్ట్ర పిలుపు మేరకు గవర్నర్‌కు వ్యతిరేకంగా కార్మికులతో నిరసన తెలిపిన ఆయన అంతోలే మృతి చెందాడు.

డీఎం శ్రీధర్ సంతాపం

తన డిపోలో సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ డ్రైవర్ భూసిబాబు గుండెపోటుతో హఠాన్ మరణం చెందడం పట్ల డిపో మేనేజర్ శ్రీధర్ ప్రగాఢ సంతాపం తెలిపారు. మధ్యాహ్నం 12:30 వరకు విధులు నిర్వహించారని కొంత నలతగా ఉందని తనకు తెలియజేయడంతో చికిత్స చేయించుకోవాల్సిందిగా సూచించానని. అంతలోనే కాగజ్‌నగర్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వెళ్ళగా గుండెపోటు వచ్చి మరణించడం బాధాకరమన్నారు.

పంట నష్ట పరిహారం ఏకరాకు రూ.50 వేలు ఇవ్వాలి

నవతెలంగాణ-కోటపల్లి

అధిక వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలు ఇవ్వాలని చెన్నూర్ నియోజకవర్గ పీసీసీ సభ్యుడు రమేష్ డిమాండ్ చేశారు. చెన్నూర్ మండలంలోని అశ్వద్, అక్కేపల్లీ, గ్రామాలలో శనివారం గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా 93వ రోజు పాదయాత్ర చేపట్టారు. గ్రామంలోని ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని భరోసా ఇస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలతో పోరాడిన ఫలితంగా రుణమాఫీని బీఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని అన్నారు. కుటుంబంలోని ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేయాలని లేనిచో బ్యాంకుల ముందు ధర్నాలు చేస్తామని అన్నారు. ప్రజలతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి కుటుంబానికి సొంత ఇంటి కల నెరవేరుస్తామని అన్నారు. నియోజకవర్గంలో తాగునీటి సమస్య అధికంగా ఉందని అధికారంలోకి వచ్చిన వెంటనే తాగునీటి సమస్యను నెరవేరుస్తామని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు వల్ల నది పరివాహక ప్రాంతాలు మొత్తం జలమయమై పంటలు మునిగిన ఇప్పటివరకు పంట నష్టంపై ప్రభుత్వం ఎలాంటి హామీ ప్రజలకు ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి రైతుకు ప్రతి సంవత్సరం పంట నష్ట పరిహారాన్ని చెక్కుల రూపంలో అందిస్తామని అన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఆయుర్వేద వైద్యాధికారిని ఆర్.శిల్ప



నవతెలంగాణ-ఆసిఫాబాద్

సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని అడ పీహెచ్‌సీ ఆయుర్వేద వైద్యాధికారిణి ఆర్.శిల్ప అన్నారు. శనివారం పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రబలే సీజన్ వ్యాధుల పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకొని వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలను పాటించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. అనంతరం దగ్గు, జలుబు, జ్వరం తదితర వ్యాధులకు సంబంధించిన ఆయుర్వేద మందులను, ఆరోగ్యకరదీపిక లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్టులు గౌతమి, శంకరయ్య పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచాలి

- జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిని రమాదేవి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు ప్రతిభ కనబరచాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిని రమాదేవి సూచించారు. ఆగస్టు 7వ తేదీన హనుమకొండ జీఎన్ఎస్ స్టేడియంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన గిరిజన క్రీడ పాఠశాల విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు ఆత్రం అంజలి, మోర్ల సాక్షి, మడవి అంజలి, కొమర జోష్న, సీడం శిరీష, శరణ్య, రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కృష్ణారావు, శిక్షకుడు విద్యాసాగర్, క్రీడల అధికారి బండ మీనారెడ్డి, జీసీడీఓ శకుంతల, ఏసీఎంఓ పి.ఉద్దవ్, ఏటీడీఓ క్షేత్రయ్య పాల్గొన్నారు.

సింగరేణి ఉన్నతాధికారుల సమీక్షా సమావేశం



నవతెలంగాణ-మందమర్రి

సింగరేణి ఉన్నతాధికారులు నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న మందమర్రి జీఎం మోహన్‌రెడ్డి జీఎం కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో డైరెక్టర్‌పా బలరాం, డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ వెంకటేశ్వరరెడ్డి, డైరెక్టర్ ఆపరేషన్స్ శ్రీనివాస్ ఏరియాల జనరల్ మేనేజర్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు మాట్లాడుతూ సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సమిష్టితో అధిగమించాలని తెలిపారు. ఎస్‌డీఎస్ యంత్రాలను పూర్తిగా సద్వినియోగం చేసుకొని బొగ్గు ఉత్పత్తికి తోడ్పడాలని, యంత్రాలకు కావాల్సిన విడి భాగాలను సమకూర్చుకోవాలని బొగ్గు ఉత్పత్తికి ఏమాత్రం ఆటంకం కలగరాదని సూచించారు. ఆడ్ మస్టర్, ఔట్ మస్టర్‌ల పై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఎస్ఓ టు జీఎం రాజేశ్వర్‌రెడ్డి, ఐఈడీ డీజీఎం రాజన్న, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ పాల్గొన్నారు.

ఏసీబీ డీఎస్పీగా రమణమూర్తి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఏసీబీ డీఎస్పీగా వివి రమణమూర్తి శనివారం బాధ్యతలు స్వీకరించారు. 1996 ఎస్సై బ్యాచ్‌కి చెందిన ఆయన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో తిర్యాని, ఉట్నూర్, జైపూర్, నెన్నెల, హాజీపూర్, లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్‌లలో ఎస్సైగాను పదోన్నతి తరువాత ఇన్స్‌పెక్టర్‌గా ఏసీబీ కరీంనగర్ రేంజ్ (ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ జిల్లాలు)లోనూ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా పని చేశారు. అలాగే కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లోను, ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన సర్కిల్‌లోనూ ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ సర్కిల్‌లోనూ పని చేసి ట్రాన్స్‌కో విజిలెన్స్ ఆదిలాబాద్‌లో డిప్యూటేషన్ పై పని చేస్తూ ఇటీవల డీఎస్పీగా పదోన్నతి పొందారు.

5వ రోజుకు రిమ్స్ కార్మికుల సమ్మె

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రిమ్స్ కార్మికులకు డీఎంఈ సర్క్యులర్ ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ ప్రకారం, కృష్ణ కన్‌స్ట్రక్షన్ కాంట్రాక్టర్ అగ్రిమెంట్ ప్రకారం వేతనాలు, ఇతర సదుపాయాలు కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సిర్ర దేవేందర్ డిమాండ్ చేశారు. శనివారం రిమ్స్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చేపడుతున్న నిరసన 5వ రోజుకు చేరింది. రిమ్స్ డైరెక్టర్ కార్యాలయం ఎదుట పారిశుధ్య కార్మికులు, సెక్యూరిటీ గార్డులు ధర్నా చేపట్టారు. కృష్ణ కన్‌స్ట్రక్షన్ కాంట్రాక్టర్ చేపట్టిన అగ్రిమెంట్ ప్రకారం వేతనాలు వేతనాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. ఈ విషయంలో డైరెక్టర్ స్పందించాలని కోరారు. ఇందులో పలువురు సంఘం నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



కేసీఆర్, ఎమ్మెల్యే జోగు రామన్న చిత్రపటాలకు పాలాభిషేకం



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

అదిలాబాద్ మండలంలోని చాంద(టి), కచ్‌కంటి గ్రామాలలో శనివారం సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే జోగు రామన్న చిత్రపటాలకు శనివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దారట్ల భాస్కర్ మాట్లాడుతూ రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే జోగు రామన్న అని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు లక్ష రుణమాఫీ చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కుర్ర లక్ష్మి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు రవి, కిరణ్, ఉపసర్పంచ్ సుదర్శన్, రైతులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వైద్య చికిత్సలను ప్రయివేటు ఆస్పత్రుల్లో చేయించుకున్న వారికి ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తోందని మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. 14 మంది లబ్దిదారులకు దాదాపు రూ.7లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ 2014 నుంచి నియోజకవర్గంలోనే దాదాపు పదిహేను వందల మంది లబ్దిదారులకు చెక్కులు అందజేశామని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, కౌన్సిలర్ అశోక్ స్వామి, నాయకులు సాజిదోద్దీన్, శివకుమార్, అతిక్ పాల్గొన్నారు.

నట్టల నివారణ మందులు తప్పక వేయించాలి

నవతెలంగాణ-నార్నూర్

పశు పోషకులు పశువులకు తప్పక నట్టల నివారణకు మందులు వేయించాలని వీఏ అబ్దుల్ అల్తాఫ్ సూచించారు. శనివారం మండలంలోని కొత్తపెల్లి గ్రామంలో పశువులకు నట్టల నివారణ మందులు వేశారు. నట్టల మందు వేయించడంతో పశువులో నట్టల నివారణతో పాటు రక్త హీనతను నివారించవచ్చని అన్నారు. వారి వెంట పశువైద్య సిబ్బంది ప్రభాకర్, సునీల్, శ్రీకాంత్ ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-సారంగాపూర్

మండలకేంద్రానికి చెందిన బీరం లక్ష్మీ(65) ఇటీవల అనారోగ్యంతో మరణించింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు శ్రీహరిరావు, జెడ్పీటీసీ రాజేశ్వర్‌రెడ్డిలు శనివారం బాధిత కుటుంబాలను పరామర్శించి, మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. వీరి వెంట మండల నాయకులు దశరథ రాజేశ్వర్, ప్రతాప్‌రెడ్డి, భోల్లోజీ నర్సయ్య, హాదీ, ఎస్‌కె సలీం, కాధర్, విలాస్‌రావులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఉట్నూర్

అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన పంచాయతీ కార్మికుడు మసీదు నర్సయ్య కుటుంబాన్ని శనివారం కాంగ్రెస్ మండల యువ నాయకుడు దుర్వ మహేష్ పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించారు. కుటుంబానికి ఎ కష్టం వచ్చిన నేను అండగా ఉండి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ఉట్నూర్ మేజర్ గ్రామపంచాయతీలో పంచాయతీ కార్మికుడిగా ఎండ్లుగా విధులు నిర్వహిస్తు వస్తున్నారని అన్నారు. మృతుడు డయేరియాతో రిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారని పేర్కొన్నారు. మృతుడు కుటుంబం నిరుపేద కుటుంబమని అన్నారు. కుటుంబాన్ని ప్రభుత్వమే అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట సామాజిక కార్యకర్త, యువ న్యాయవాది నాతరి రాజు, నాయకులు మహేష్, రవి, నితిన్, పరమేశ్వర్‌రావు, కలీం, అఖిల్, శ్రీకాంత్, ఉన్నారు.

సేవాదీక్ష చేపట్టిన కంది శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ కాంగ్రెస్ నాయకులు కంది శ్రీనివాస్‌రెడ్డి తన జన్మదినం సందర్భంగా సేవా దీక్ష చేపట్టారు. తన జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఎలాంటి ఆడంబరాలకు, సంబరాలకు పోకుండా సేవాదీక్షకు పూనుకున్నారు. పేదలు, అభాగ్యులు, వరద బాధితులకు నిత్యావసరాలు అందించి, తన ఔదార్యాన్ని చాటుకున్నారు. పట్టణంలోని ఖానాపూర్, కొలీపుర, చిల్కూరి లక్ష్మీనగర్, తాటిగూడ, భగత్‌సింగ్‌నగర్, ఖుర్షిద్‌నగర్, కేఆర్‌కే కాలనీల్లో విస్తృతంగా పర్యటించి, నిత్యావసరాలు అందించి అండగా నిలిచారు. ఈ సేవా దీక్ష కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు గిమ్మ సంతోష్, షకిల్, కిజర్‌పాషా, మోసిన్ పటేల్, చంటి, ఎంఎం. కలీం, వసీం రంజాని, షేక్ నదీం, అబ్దుల్ రషీద్, కొండూరి రవి, మాజీ కౌన్సిలర్ ఓసావార్ సురేష్, మానే శంకర్, మొహమ్మద్ రఫీక్, షేక్ అజీజ్, అబ్దుల్ సమద్, మునీర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

సర్వమత ప్రార్థనలు...

ఆదిలాబాద్ కాంగ్రెస్ నాయకులు కంది శ్రీనివాస్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన క్యాంపు కార్యాలయం ప్రజా సేవాభవన్‌లో సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. అన్నిమతాలకు చెందిన పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో గిమ్మ సంతోష్, నాగర్కర్ శంకర్, షకీల్, కృష్ణారెడ్డి, మహేందర్‌రెడ్డి, రామ్‌రెడ్డి, ప్రవీణ్, దర్శనాల చంటి ఉన్నారు.

విద్యారంగంపై అసెంబ్లీలో చర్చించాలి

నవతెలంగాణ-నిర్మల్

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో విద్యారంగం గురించి చర్చించి సమస్యలు పరిష్కారం చేయాలని, నూతన విద్యావిధానం 2020ను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నేడు ఛలో అసెంబ్లీ నిర్వహిస్తున్నట్టు అధ్యక్ష, కార్యదర్శులు నవీన్ శీతల్కర్ అరవింద్ శనివారం ఓ ప్రకటలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గత మూడేండ్లుగా రూ.5,177 కోట్లు పెండింగ్ స్కాలర్ షిప్స్, రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయలేదని పేర్కొన్నారు. గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్‌లో సమస్యలు అలాగే ఉన్నాయని తెలిపారు. మెస్ బిల్లులు విడుదల చేయలేదని విమర్శించారు. యూనివర్సిటీలలో ఫీజులు పెంచి ఉన్నత విద్యకు దూరం చేస్తుందని పేర్కొన్నారు. ప్రయివేట్ విద్యాసంస్థలలో భారీగా పెంచిన ఫీజులు, విద్యారంగంలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ, తగ్గిన నిధులు కేటాయింపు, గురుకులాలకు సొంత భవనాలు నిర్మాణం చేయాలని కోరారు. అలాగే రాష్ట్రంలో బీజేపీ తీసుకొస్తున్న నూతన విద్యావిధానం అమలు చేయలేమని తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.

పాత పెన్షన్ సాధనకై అలుపెరుగని పోరాటం

- టీఎస్‌సీపీఎస్ఈయూ జిల్లా అధ్యక్షుడు కృష్ణారావు

నవతెలంగాణ-దిలావర్‌పూర్

కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ ఎంప్లాయ్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 12న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు జిల్లా అధ్యక్షులు కృష్ణారావు పేర్కొన్నారు. శనివారం నర్సాపూర్ (జి) జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాత పెన్షన్ సాధించేందుకు అలుపెరుగని పోరాటం సాగిస్తామని అన్నారు. ఇందులో భాగంగా నర్సాపూర్ మండల కేంద్రంలో జరుగుతున్న ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమంలో నిర్వహించబోయే పలు కార్యక్రమాల గురించి, ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో రెండు లక్షలకు పైగా సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు ఉన్నారని వీరందరూ పాత పెన్షన్ విధానం లేకపోవడంతో ఆవేదన చెందుతున్నారని అన్నారు. ఇప్పటికే ఐదు రాష్ట్రాలు సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ అమలు పరిచాయని, తెలంగాణలో కూడా త్వరలోనే పాత పెన్షన్ విధానాన్ని తీసుకురావాలని చెప్పి ఆయన విజ్ఞప్తి చేశారు. ఇటీవల తమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం స్థిత ప్రజ్ఞ చేపట్టిన రాష్ట్ర వ్యాప్త రథయాత్ర ముగిసిందని, దీనికి ఉద్యోగ ఉపాధ్యాయులు బ్రహ్మరథం పట్టారని చెప్పేసి గుర్తు చేశారు. ఇదివరకే గ్రాట్యూటీని, కుటుంబ పెన్షన్‌ను సాధించుకున్నామని, ఎన్నికలు సమీపిస్తున్న వేళ పోరాటాలు చేసి సీపీఎస్‌ను రద్దు చేయించుకుందామని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. అసెంబ్లీ రద్దు కాకమునుపే సీపీఎస్‌ను రద్దు చేయాలని ఆయన కోరారు. ఆగస్టు 12 కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి రెండు లక్షల మంది ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులతో కలిసి హాజరవుతున్నారని ఆయన గుర్తు చేశారు. భోజన విరామ సమయంలో నినాదాలు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కిషన్‌రావు, టీయూటీఎఫ్ రాష్ట్ర నాయకులు మురళి మనోహర్‌రెడ్డి, నాగేష్, భూమేష్, ఫణీందర్ పీఆర్‌టీయూ నాయకులు పూర్ణచంద్, నాయకులు చంద్ర శేఖర్రావు, దర్శనం దేవేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గిరిజన విద్యార్థులకు కంప్యూటర్ విద్యాబోధన



నవతెలంగాణ-ఉట్నూర్

గిరిజన విద్యార్థులకు కంప్యూటర్ ద్వారా విద్యాబోధన అందించడం జరుగుతుందని ఐటీడీఏ పీఓ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. శనివారం స్థానిక కేబీ ప్రాంగణంలోని పీఎమ్మార్సీ భవనంలో ఆదిలాబాద్, నిర్మల్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు చెందిన డీటీడీఓలు, హెచ్ఎంలు, గురుకుల ప్రిన్సిపాల్స్‌కు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ సౌజన్యంతో కార్పొరేట్ సోషల్ రెస్ప్ కార్యక్రమంలో భాగంగా ఐటీడీఏ పరిధిలోని 4 గురుకుల పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయిలో కంప్యూటర్ విద్యను గిరిజన విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. ఈ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్, ఫర్నిచర్, తదితర సౌకర్యాలను కల్పిస్తూ, పిల్లలకు కంప్యూటర్ సైన్స్, కోడింగ్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అంశాలలో భోదన చేస్తు, గణితం, ఇంగ్లీషు, తెలుగు విషయాలను అనుసంధానం చేస్తు, నేటి సమాజ పోకడలకు అనుగుణంగా విద్యార్థులను తయారు చేయడమే లక్ష్యంగా అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ సంస్థ కృషిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అమెజాన్ ఫ్యూహాకర్త ఇంజనీర సంస్థ మేనేజర్ వికాస్ ఒమర్, ఐటీడీఏ డీడీ దిలీప కుమార్, గురుకుల ఆర్సీఓ గంగాధర్, ఆసిఫాబాద్ డీడీ రమాదేవి, మంచిర్యాల్ డీటీడీఓ నీలిర, నిర్మల్ డీటీడీఓ అంబాజీ, ఏసీఎంఓలు ఉన్నారు.

రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై అసెంబ్లీలో మాట్లాడాలి

నవతెలంగాణ-బోథ్

బోథ్‌ను రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అసెంబ్లీలో మాట్లాడాలని రెవెన్యూ డివిజన్ సాధన సమితి నాయకులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో గత 20 రోజుల నుంచి బోథ్ రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ నాయకులు రిలే దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని తుడుం డోలు, ఆదివాసీ వాయిద్యాలతో సాంప్రదాయబద్ధంగా ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్‌లో మానవహారంగా ఏర్పడి తుడుం మోగించారు. రెవెన్యూ డివిజన్ పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలిపారు. రెవెన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే తన వైఖరి వీడి రెవెన్యూ డివిజన్, డిగ్రీ కళాశాల, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయం, ఫైర్ స్టేషన్ గురించి అసెంబ్లీలో మాట్లాడాలని డిమాండ్ చేశారు. రిలే దీక్షలో కూర్చున్న వారిలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు రాజన్న, పంద్రం శంకర్, ధుర్వ సింధు, విశ్వేశ్వర్, భోజన్న, ధన్నూర్ గ్రామం మాజీ సర్పంచ్ శంకర్, బాబెరా సార్‌మేడి, వివిధ గ్రామాల నుంచి వచ్చిన పటెళ్లు, పూజారులు, యువకులు పాల్గొన్నారు.



సెప్టెంబర్ 9న జాతీయ లోక్ అదాలత్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అత్యధికంగా కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించి, ఆదిలాబాద్‌ను రాష్ట్రంలో మంచి స్థానంలో నిలబెట్టేలా ప్రతిఒక్కరూ కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీఆర్ఆర్ వరప్రసాద్ అన్నారు. సెప్టెంబర్ 9న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌పై జిల్లా కోర్టులో పోలీసులు, న్యాయవాదులతో శనివారం సమావేశం నిర్వహించారు. రాజీపడదగ్గ కేసుల వివరాలను పోలీసు స్టేషన్ల వారీగా తెలుసుకుంటూ కక్షిదారులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఆ కేసుల్లో సివిల్, కంపాడబుల్ క్రిమినల్ కేసుల వివరాలను తెలుసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్‌లో కేసు పరిష్కారం అయితే మళ్లీ అపీల్‌కు వేళ్లే అవకాశం లేదన్నారు. అదేవిధంగా లోక్ అదాలత్‌లో పరిష్కరించే కేసుల గురించి తెలియక లక్ష్యాన్ని చేరుకోలేక పోతున్నామని అన్నారు. సెప్టెంబర్ 9వ తేదీన నిర్వహించే లోక్ ఆదాలత్‌తో అత్యధికంగా కేసులు పరిష్కరించేందుకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు శివరాం ప్రసాద్‌రావ్, దుర్గారాణి, జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి, డీఎల్ఎస్ఏ కార్యదర్శి క్షమాదేశ్‌పాండే, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్రాల నగేష్, పీపీలు, న్యాయవాదులు, పోలీసులు పాల్గొన్నారు.

డెంగ్యూ బాధితులకు మెరుగైన వైద్యం అందించాలి

- మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-నిర్మల్

డెంగ్యూతో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని బీజేపీ నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పలువురని పరామర్శించారు. వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో జ్వరాలు, డెంగ్యూ సోకి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వైద్య సిబ్బంది గ్రామాల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి మందులు అందించాలని డిమాండ్ చేశారు. రోగాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఇప్పటివరకు వైద్య అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించలేదని విమర్శించారు. కబ్జాలు, కమిషన్లపై ఉన్న శ్రద్ధ ఓట్లు వేసి గెలిపించిన ప్రజలపై లేదని మండిపడ్డారు. ఆస్పత్రిలో డ్యూటీ డాక్టర్ల సంఖ్య పెంచాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ముత్యం రెడ్డి, మార గంగారెడ్డి, తక్కల రమణారెడ్డి, అంజయ్య, నాగరాజు, సాయిలు, బాలకృష్ణ, ఆనంద్, కృష్ణ, తులసి రామ్ పాల్గొన్నారు.



బిల్లులు నిలిపివేయాలని డీపీఓకు గ్రామస్తుల వినతి

నవతెలంగాణ-కుభీర్

సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యత చేపట్టలేదని, బిల్లులు నిలిపివేయాలని శనివారం కుభీర్ గ్రామస్తులు డీపీఓ శంకరయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడారు. గత రెండు నెలల కింద మండల కేంద్రంలోని కాలనిలో సీసీ రోడ్లుకు ప్రభుత్వం లక్షల నిధులు మంజూరు చేసి, పనులను చేపట్టారు. చేసిన ఆ పనులు పూర్తిగా నాసిరకంగా చేపట్టడంతో రోడ్లు అన్ని రెండు నెలలకే పూర్తిగా చెడిపోయాయని గ్రామస్తులు ఆరోపించారు. ఈ విషయమై శనివారం డీపీఓను తన కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. డీపీఓ శంకరయ్య పనులను పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ వినతిపత్రం అందజేసిన వారిలో సప పండరి, నాగేందర్, జావిద్ ఖాన్, భూషణ్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండలంలోని చామన్‌పల్లి గ్రామానికి చెందిన దేవుడు మల్లయ్య, పి. జంగన్న, ఎన్.గంగా మల్లు ఇటీవల మరణించగా, మృతులు ఎఫ్ఏసీఎస్ సంఘ సభ్యులు కావడంతో విషయం తెలిసి డీసీసీబీ వైస్ చైర్మెన్ రఘు నందన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం బాధిత కుటుంబాలను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. అండగా ఉంటామని ధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి అల్లోల సురేందర్‌రెడ్డి, ఎఫ్ఏసీఎస్ డైరెక్టర్ బొమ్మెన సాయమ్మ, ఎంపీపీ అడ్వాల పద్మ రమేష్, జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, మండల కన్వీనర్ కృష్ణరెడ్డి, సర్పంచ్ గంగాధర్, ఎంపీటీసీ అనిత సురేష్, నాయకులు జహీర్, నరేష్‌రెడ్డి, సుదర్శన్, రాజేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని భరంపూర్ కొండపైన ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం నేరడిగొండ జెడ్పీటీసీ అనిల్ జాదవ్ ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఆలయంలో కుటుంబసమేతంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. బోథ్ నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో పాడి పంటలు పుష్కలంగా, పండి రైతులు ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు ముడుపు కేధరేశ్వర్‌రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు తిరుమల్‌గౌడ్, ఇచ్చోడ సర్పంచుల సంఘం అధ్యక్షుడు పాండురంగ్, రమాకాంత్, జావిద్, వెంకట్రావ్, దేవేందర్‌రెడ్డి, సాబీర్, కాలీమ్, భీంరావ్, నిఖిల్, వినయ్, రమాకాంత్, మల్లేష్ పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలి

నవతెలంగాణ-దస్తురాబాద్

అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా వ్యవహరించాలని ఖానాపూర్ సీఐ మోహన్ అన్నారు. మండలంలోని ఆకొండపేట గ్రామంలో శనివారం పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని అన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి ధరించాలని అన్నారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని అన్నారు. ఆన్‌లైన్‌లో వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లను నమ్మకూడదని అన్నారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు గ్రామాల్లోకి వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ సీజన్‌లో ట్రాక్టర్ యజమానులు కేజీవీల్స్‌తో రోడ్లపై వెళ్లకూడదని ఆయన అన్నారు. కడం దస్తురాబాద్ పెంబి ఖానాపూర్ ఎస్సైలు రాజు, ప్రభాకర్‌రెడ్డి, రజనీకాంత్, శంకర్, సర్పంచి పోషలింగం, యువ నాయకులు కామెర శ్రీనివాస్, రాజు, మల్లేష్ ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-నార్నూర్

వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఆశా కార్యకర్తలకు పీహెచ్‌సీ వైద్యుడు రాంబాబు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. పాటించాల్సిన అంశాలను పంపిణీ చేయాల్సిన మందులను వివరించారు. ఇందులో హెచ్ఈఓ నాందేవ్, హెల్త్ సూపర్‌వైజర్ చరణ్‌దాస్, సతవ్వ ఏఎన్ఎంలు వివిధ గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎలాంటి షరతులు లేకుండా బీడీ కార్మికులకు పింఛన్ ఇవ్వాలి

నవతెలంగాణ-దస్తురాబాద్

ఎలాంటి షరతులు లేకుండా బీడీ కార్మికులకు ప్రతి ఒక్కరికి పింఛన్ ఇవ్వాలని కోరుతూ ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖా నాయక్ ఆధ్వర్యంలో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డిని హైదరాబాద్‌లోని కార్యాలయంలో కలిసినట్లు ఖానాపూర్ నియోజకవర్గ టేకదారుల సంఘం అధ్యక్షుడు దాసరి సత్తయ్య తెలిపారు. బీడీపీఎఫ్ ఉండి కటాఫ్ తేదీని లెక్కలోకి తీసుకోకుండా ప్రతి ఒక్కరికి పింఛన్ ఇవ్వాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో బీడీ టేకదారులు ఆకుల లచ్చన్న, శ్రీనివాస్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, భాస్కర్, కరుణాకర్ ఉన్నారు.

మంత్రి హరీశ్‌రావును కలిసిన బోథ్ ఎమ్మెల్యే

నవతెలంగాణ-బోథ్

మంత్రి హరీశ్‌రావును బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు శనివారం హైదరాబాద్‌లోని మర్యాదపూర్వకంగా కలిశారు. బోథ్ మండల కేంద్రంలోని 50 పడకల ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినందుకు కలిసి, శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రమాదవశాత్తు రిమ్స్‌పై నుంచి పడ్డ కార్మికుడు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా కేంద్రంలోని రిమ్స్‌లో శానిటేషన్ వర్కర్ ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం.. రిమ్స్ ఫస్ట్ ఫ్లోర్‌లో పనిచేస్తున్న గంగన్న అనుకోకుండా కింద పడటంతో చేతులతో పాటు నడుముకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు వైద్యుల వద్దకు తీసుకెళ్లారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. కాగా రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ కార్మికుడి పరిస్థితిని పరిశీలించారు. రిమ్స్ కార్మికుల పట్ల జాగ్రత్తలు తీసుకోకపోవడం కారణమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ ఆరోపించారు. వెంటనే కార్మికుడికి నాణ్యమైన వైద్యం అందించాలని కోరారు.

గాయపడ్డ కార్మికుడికి సుహాసినిరెడ్డి పరామర్శ..

ఆదిలాబాద్ రిమ్స్ భవనంపై పనిచేస్తూ ప్రమాదవశాత్తు కింద పడి తీవ్రగాయాలపాలైన పారిశుధ్య కార్మికుడు గంగన్నను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసినిరెడ్డి శనివారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తోటి కార్మికులను అడిగి తెలుసుకున్నారు. రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్‌ను కలిసి కార్మికుడికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని కోరారు.

పాముకాటుతో ఎద్దు మృతి

నవతెలంగాణ-సిరికొండ

పాము కాటుతో ఎద్దు మృతి చెందిన సంఘటన మండలంలో కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన అజ్గర్ అనే రైతు తన పంట పొలంలో పనులు చేస్తుండగా పాము ఎద్దుకు కాటు వేసింది. వైద్యం చేసినప్పటికీ మృతి చెందింది. మృతి చెందిన ఎద్దు విలువ సుమారు రూ.50 వేల వరకు ఉంటుందని, రైతు అజ్గర్ తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

జెడ్పీ ఎదుట టీపీటీఎఫ్ నిరసన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సాధారణ భవిష్యత్ నిధిపై ఉన్న ఆర్థిక ఆంక్షలు తొలగించాలని శనివారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సభ్యులు జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం జడ్పీ సీఈఓ గణపతికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆత్రం భుజంగరావు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న లోన్లు, ఫైనల్ పేమెంట్స్ వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు ఉన్నారు.

జైలును సందర్శించిన లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సభ్యులు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



ఆదిలాబాద్ జిల్లా జైలును లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సభ్యులు శనివారం సందర్శించి, ఖైదీలతో వారి కేసుల వివరాలను తెలుసుకున్నారు. ఖైదీలు ఏదైనా కేసులో బెయిల్ కోసం దరఖాస్తు చేసేటప్పుడు వారి ఆర్థికస్థితి, అక్షరాస్యత ఆధారంగా వివక్ష చూపకూడదని అన్నారు. పరిస్థితిని బట్టి కొన్ని కఠినమైన షరతులను సడలించడానికి లీగల్ ఎయిడ్ డిఫెన్స్ సిస్టమ్ పనిచేస్తుందని, దీని ద్వారా ప్రతి ఖైదీ న్యాయ సేవలను పొందేందుకు అర్హులని తెలిపారు.